



# పంకజం

కొండవలస శ్రీనివాసరావు

**పంకజం** మా ఇంట్లో పని మనిషి. సుమారు పాతికేండ్ల వయసుంటుంది. చామనచాయలో చూపరులనిట్టే ఆకర్షిస్తుంది. ఆ పిల్ల అందంఅంతా ఆ కత్తెర కళ్ళలోనే ఉంది. పంకజం చూపుల్లో ఒక్కసారి చిక్కుకున్న వాడికి కొన్నాళ్ళ వరకు ఆ చూపులు వెంటాడుతూనే ఉంటాయి.

పంకజం నాలుగిళ్ళలో నీళ్ళు పోసి బతుకుతుంది. దాని తల్లి మాణిక్యంకూడా ఆ నాలుగిళ్ళలోనే పాచిపని చేస్తుంటుంది. అందులో మా ఇల్లొకటి. పంకజం మా వీధి చివరి ఇంట్లో తల్లితో నివసిస్తూ ఉంది. పంకజంపై ఎవరికీ మంచి అభిప్రాయం లేదు. ఎప్పుడూ ఎవరో ఒకరు వాళ్ళింటికి వచ్చి పోతూ ఉంటారు.

ఎప్పుడూ నీట్‌గా, మంచి చీర కట్టుతో ఉండే పంకజాన్ని చూస్తే కొత్త వారెవరైనా పనిమనిషనుకోరు. ఇలాగే ఒకసారి మా స్నేహితులు పార వచ్చారు. మా ఇంట్లో ఉన్న పంకజాన్ని చూసి, ''ఎవర్రా ఆవిడ? మీ చుట్టాలా?'' అని అడగడం జరిగింది. 'మా పనిమనిషి' అని చెప్పేసరికి ''ఇంత మరానా పనిమనుషులుంటారా?'' అని విస్తుపోయారు.

పంకజం తల్లి మాణిక్యం ఇరవై ఏళ్ళ కిందట ఈ వూరు వచ్చింది. ఒరిస్సా సరిహద్దున గల ఒక పల్లెటూరు నుండి లారీ డ్రైవరొకడు మాణిక్యాన్ని లేవదీసుకుని ఈ వూరు వచ్చాడంటారు. అప్పటికే మాణిక్యానికి పంకజం పుట్టి ఉంది. తరవాత ఆ లారీ డ్రైవరు యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అప్పటినుండి మాణిక్యం పంకజాన్ని పెంచుకొచ్చింది.

మాణిక్యం ఎప్పుడు మొదలు పెట్టిందో కాని, ఈ'వృత్తి' కారణం దానింటికి వెళ్ళని మగాడు లేడు. ఎవరిని ఏ విధంగా 'టేకిల్' చేస్తే డబ్బులు వస్తుందో మాణిక్యానికి బాగా తెలుసు.

అప్పుడప్పుడు పై నుండి ఎక్కడినుండో ఆడపిల్లలను తెచ్చి తనింట్లో ఉంచి మాణిక్యం తారుస్తుందంటారు. అందుమూలంగా వచ్చే కమీషను, అందుపై నాలుగిళ్ళలో చేసే పనిమీద వచ్చే డబ్బుతో దర్జాగా ఏ లోటు లేకుండా గడుపుకొస్తున్నారు తల్లీ కూతుళ్ళు.

పంకజానికి పొగరు, గడుసుతనం, రౌడీతనం బాగా అబ్బాయి. దాని పరిస్థితులే అందుకు కారణమేమో! అందుకే అదంటే కొంత జడుస్తారు కూడా. అయినా కష్టంలో ఉన్న వారిని చూస్తే జాలిపడి, వారికి కావలసిన సహాయం చేస్తుంది పంకజం.

పంకజం మా ఇంట్లో పనిమనిషిగా చేరి పదేళ్ళయింది. పంకజం గురించి విన్న మా ఆవిడ మొదట్లో ''ఇటువంటి దాన్నెందుకండీ పనిలో చేర్పించారు? మాన్పించేయండి'' అనేది.

''పనిమనుషులతో పేచీలెన్ని ఈ రోజుల్లో పంకజాన్ని మాన్పిస్తే అంత తొందరగా తిరిగి పనిమనిషి కుదురుతుందా! సమయం చూసి, ఏదో కారణం చూపి మాన్పించేద్దాంలే'' అని మా ఆవిడతో అనేవాడిని.

ఎవరితో ఎలా ఉంటుందో కాని, పంకజం మా ఇంట్లో వినయ విధేయతలతో పనిమనిషిలానే ప్రవర్తిస్తుంది. మా ఇంట్లో పనికి వచ్చేటప్పుడు నేను కాని ఇంట్లో ఉంటే అదో రకంగా కుంచించుకుపోతూ, ఏదో చేయని నేరం చేసి తప్పించుకుని తిరుగుతున్నట్టు ఉంటుంది. అసలు పంకజం నాతో ఎప్పుడూ మాట్లాడదు. విధిలేనిపరిస్థితిలో మాట్లాడవలసి వస్తే, ముక్తసరిగా తూచి తూచి మాట్లాడుతుంది.

మా శ్రీమతితో మాత్రం ఎంతో చనువుగా మాట్లాడుతుంది. తన గడి దాటకుండా మర్యాదిస్తూ మాట్లాడుతుంది. మా పిల్లలు బాబు, పాపలను చేరదీసి ఆడిస్తుంది.

నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ఈ వూళ్ళో ఒక్క రోజుకూడా నాగా లేకుండా నీళ్ళు తెచ్చి పోస్తుంది పంకజం. దాని తల్లి మాణిక్యంకూడా మాతో అసభ్యంగా ఎప్పుడూ ప్రవర్తించ లేదు.

మా కెప్పుడు నీళ్ళకు కాని, పనికి కాని ఇబ్బంది కలగనీయని పంకజాన్ని పని నుండి మాన్పించడానికి తగిన కారణం మాకు దొరకలేదు.

ఒకనాడు ఆ సంగతే అడిగాను మా ఆవిడను ''పంకజాన్ని పనినుండి మాన్పించేద్దామా ?'' అని.

''ఎందుకు లెండి అది ఎలా పోతే మన కేం! అది మన పట్ల గౌరవంగా ప్రవర్తిస్తుంది. మన పని

కెప్పుడూ నాగా వేయడు. ఇప్పుడు దాన్ని మాన్పించేస్తే, మన పని సరిగా చేసే పని మనిషి కుదరటం కష్టమండీ. కాకపోతే చూడండి మన పొరుగు వారు ఇప్పుడప్పుడే సంవత్సరంలో నలుగురు పని మనుషుల్ని మాన్పించేరు. ఏం లాభం!

పంకజం వల్ల మన కెటువంటి ఇబ్బంది కలగనప్పుడు దాని గుణంతో మన కేం పనండి? మన క్కావలసింది పని, మన పట్ల దాని ప్రవర్తన. మన బాబు, పాపలను చూస్తే పంకజం ఎంతో ముచ్చటపడాతుందండీ. అది మనంటికి పనిలో కొచ్చేటప్పుడు ఇంట్లోమీరు గాని లేకపోతే, కొంచెం సేపు మనింట్లో ఉండి పిల్లల్ని ఎంతో సరదాగా ఆడిపిస్తుందండీ''అని అంది మా ఆవిడ.

పంకజం పిల్లల్ని ముట్టుకుంటే మైల పడినట్టు భావిస్తూ'' సుశీ, పిల్లలెందుకు పంకజంతో ఆడిపిస్తావు?'' అన్నాను.

''అదేమిటండీ! అది నీళ్ళు మోయగాలేనిది పిల్లల్ని ఆడిపిస్తే తప్పటండీ? అదిలా ఆడిపించటం వలన నాకు వాళ్ళ అల్లరికూడా కొంత తగ్గుతుంది కదండీ!'' అందిసుశీల. ''పంకజం మనంఅనుకున్నంత చెడ్డదేం కాదులెండి'' అని ఒక సర్టిఫికేటుకూడా ఇచ్చింది. అదే మేమిస్తే కొంప అంటుకోదూ? ఆడవాళ్ళు కాబట్టి వాళ్ళ ద్వారా ఏం జరిగినా పరవాలేదు. అంతటితో పనిమనిషిని మాన్పించే ప్రతిపాదన విరమించుకున్నాము.

''సరే నీ ఇష్టం, పంకజం గురించి ఇంతగా చెబుతుంటే నేనేనా కాదనేది'' అన్నాను.

ఆ వేళ వీధిలోనుండి ఇంటికి వచ్చేసరికి రేడియోలో 'స్పాట్‌లైట్' వస్తూంది. బాబు, పాప పడుకున్నారు. వారి కోసం తెచ్చిన పాలకోవా టేబిలు మీద పెట్టి, బట్టలు విప్పుతున్నాను. వారపత్రిక చదువుతున్న సుశీల నన్ను చూసి, ఆ పత్రికఅక్కడ పడేసింది.

''ఇంతాలస్యం ఏమండీ? పిల్లలు మీరు వస్తారని చూసి, చూసి ఇప్పుడే నిద్ర పోయారు'' అంది.

''తొందరగా రావాలనే అనుకున్నాను. అయినా ఆలస్యం అయింది. సయం ఈ బడిపంతులు ఉద్యోగం కాబట్టి సరిపోయింది కాని, అదే ఏదో ఆఫీస్‌లో గుమాస్తా అయితే, ఏ పది గంటలో అవుతుంది ఒకోసారి'' అన్నాను.

''అలా లేదు కనుకనే ఆలస్యానికి కారణం అడుగుతుంట. రోజూ వేగం వచ్చే మీరు ఇవాళ ఇంత రాత్రయిందేమా అని! అదిమ్నా పిల్లలు 'అమ్మా, నాన్న ఎక్కడికెళ్ళారే అంటూ ఒకటే గొడవ.''

''వాళ్ళే అలా అడుగుతున్నారా! లేక నీకేమైనా అలాంటిది లేదా?'' అన్నాను తమాషాగా.

''పోండి ఎంతసేపూ నామీదే మీకళ్ళన్నీ'' అంది మా ఆవిడ.

మొత్తంమీద ''ఆలస్యానికి కారణం చెప్పారు కాదు'' అంది తిరిగి.

''ఆఁ అదే నా పే ఫిక్సేషన్ గురించి మా 'ఇ.ఒ.' మాట్లాడి వస్తున్నాను.''

''ఏమన్నారండీ! జీతంలో ఒక యాభై రూపాయలైనా కలుస్తుందా?'' అని ఆశగా అడిగింది.

అవిడాశ ఎందుకు కాదనాలనే ఉద్దేశంతో ''మొత్తంపై యాభై లేక అరవై రూపాయల దాక నా జీతంలో కలియొచ్చు అని మా 'ఇ.ఒ.' అన్నాడు'' అన్నాను.

''అయితే బకాయిలు బాగా వస్తుందన్న మాట. రెండు మూడు వేల దాకా రావచ్చు'' అంది తిరిగి.

''ఇలా మాటలతో గడిపేస్తావా, లేక భోజనం ఏమైనా ఈ రాత్రికి ఉందా'' అన్నాను.

''అంతేలెండి. డబ్బు విషయం వచ్చేసరికి కప్పు దాటు వేస్తారు, కాళ్ళు కడుక్కు రండి. వడ్డిస్తాను'' అని వంటింట్లోకి వెళ్ళింది సుశీల.

కాళ్ళు కడుక్కుని, వంటింట్లోకి వెళ్ళాను. సుశీల భోజనం వడ్డించింది. వేపిన చేపముక్కల కూర వడ్డించింది.

''చేప లెక్కడివి, సుశీ'' అన్నాను.

''బాబును బజారుకు పంపి తెప్పించానండీ చాలా చవగ్గా తెచ్చాడు. మీ కంటే నయమే బేరం చేయడంలో'' అంది. బాబు ప్రయోజకత్వానికి మురిసిపోతూ.

''అయితే, వాడి ప్పుడే బజార్లంట తిప్పుతున్నావన్నమాట అంతేలే. కొడు కందొస్తే నా పనింతే'' అన్నాను అదో రకంగా నవ్వుతూ.

''అవేం మాటలండీ! సాయంత్రం కూరేమీ తేకుండా మీరేనా ఇప్పుడు వచ్చారు. అంతేలెండి! వచ్చేసరికి ఉట్టి అన్నం వడ్డించక, మంచి కూరతో భోజనం వడ్డిస్తే, అలాగే అంటారు. ఇంతకూ ఎరియర్స్ ఎంతొస్తుందో చెప్పారు కారు'' అంది తిరిగి ఆ విషయం రాబట్టాలని.

''ఆఁ. ఒక రెండు వేల వరకు రావచ్చు'' అన్నాను.

''అయితే విరిగి పోయిన నా నెక్లెస్ బాగు చేయించండి'' అంది.

''అదేం లేదు ముందు టేప్ రికార్డర్ కొనాలనుకుంటున్నాను. రోజూ బాబు దాని గురించే కలవరిస్తున్నాడు. ఆ పైన ఏమైనా మిగిలితే నీ నెక్లెస్ రిపేరు.''

''సర్లెండి, వాడి కోరికైనా తీర్చండి'' నీరసంగా.

''అక్కడికి నీ కోర్కెలేవీ తీర్చనట్టు!'' అంటూ భోజనం ముగించి లేచాను. మంచం పై వాలి ఆ వేళ వచ్చిన వీక్లీ తిరగ వేస్తున్నాను.

వంటింటి పనులు ముగించి వచ్చి యాలకకాయ అందించింది సుశీ.

మంచంపై నా పక్కను కూర్చుంటూ నా కాళ్ళు ఒత్తుతూంది.

''ఏమండీ! మన పంకజం లేదూ! అది మంచిదేనండీ. దాని కసలు ఆ చెడ్డ పని చేయడం ఇష్టం లేదటండీ. తనతల్లే బలవంతంగా తన్నట్లా తయారు చేసిందటండీ. పంకజానికి పెళ్ళి చేసుకుని మొగుడితో సంసారం చేసుకోవాలని ఉండేదట. చెడ్డ పేరు పడిన మాణిక్యం కూతుర్ని ఎవరు పెళ్ళి చేసుకుంటారు? అందుకే అంటారు 'తల్లి తండ్రులు చేసే పాపానికి ఫలితం వారి పిల్లలు అనుభవిస్తా'రని. పంకజం ఇదంతా సాయంత్రం ఏడుస్తూ చెప్పిందండీ.''

నేను సుశీల చెబుతున్న దంతా వింటున్నాను. అయినా నేనేం చేయగలను జాలి పడ్డం తప్ప!


పంకజం ఎదురుగా ఎవరూ అనరు గాని అదంటే చాలా నీచభావం చూపిస్తుంది సంఘం.

''మనం ఏం చేయగలం? పడుకో, సుశీ'' అని చెప్పి ప్రక్కకు తిరిగి పడుకున్నాను.

సుశీల లైటార్పి వచ్చి, నన్ను తన వైపుకు తిప్పుకుంది.

దసరా పండుగ దగ్గర పడింది. నేను, సుశీ ఒకరి నొకరం బాగా అర్థం చేసుకోవటం వల్లనో, లేక ఒకరి నొకరం విడిచిపెట్టలేకనో నాలుగేళ్ళబట్టి సుశీల వాళ్ళ కన్నవారింటికి వెళ్ళలేదు. మా మామయ్యగారు ఖర్గపూర్‌లో రైల్వేలో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడ దసరాలు బాగా చేస్తారట. ఈసారైనా తప్పక రమ్మనమని మా బావమరిదిని పంపారు.

లోగడ ఎప్పు డెప్పుడు వాళ్ళ వాళ్ళు పిలుపుకు వచ్చినప్పుడు వెళ్ళు, సుశీ అని అంటే, నాకు సరిగా



నిడుపాయం కుదరదనే భావంతో పుట్టింటికి వెళ్ళేవి కాదు. కాని, ఈ సారి మాత్రం "మా వాళ్ళ ఇంటికి వెళ్దామండీ" అన్న సుశీల మాట కాదనలేక పోయాను.

"నీవు, పిల్లలు ముందు మీ తమ్ముడితో వెళ్ళండి. నేను దసరా సెలవు లిచ్చాక వస్తాను. బాబు బడికి సెలవు లిచ్చేదాకా సెలవు పంపేస్తాను" అన్నాను.

"అలాగే మేం ముందు వెళిపోతాం. సెలవు లివ్వాక తప్పక రండి. దసరా పండగ పోయాక అందరం కలిసి వచ్చేద్దాం" అంది సుశీల.

నావడా స్టేషన్‌లో జనతా ఎక్స్‌ప్రెస్ ఎక్కించాను సుశీలను, పిల్లల్ని, మా బావమరిది తోడుగా. బండికదిలేవరకు సుశీల నాకు జాగ్రత్తలు చెప్తూనే ఉంది


"ఆరోగ్యం జాగ్రత్తండి. వంట అంతగా చేత కాకపోతే హోటల్లో భోంచేసేస్తుండండి" అంటూ మరీ జాగ్రత్తలు చెప్తోంది. బాబు, పాపలు "నాన్నా మరి మీరు ఖరగ్‌పూరు రావాలి" అని చెరొక బుగ్గపై ముద్దు పెట్టారు. ఆ తీయని అనుభూతి పొందేంతలో బండి కూత కూసి కదిలింది. నేను గబగబ బండి దిగాను. "వస్తామండి" అంటూ సుశీ నా కళ్ళలోకి చూసింది. తన కళ్ళలో ఏదో సన్నని నీటి తుంపర కన్పించింది నాకు. మా బావమరిది "బావగారూ! సెలవుల్లో తప్పక రండి" అంటూ హెచ్చరించాడు. పిల్లలు నేను కనుమరుగయ్యే వరకు చేతులు వూపుతూనే ఉన్నారు టా...టా అంటూ. ఏమిటో ఈ అనుబంధాలు!

ఇంటికి వచ్చాను. పిల్లల అల్లరితో, కిష్కింధలా ఉండే ఇల్లు నిర్జనారణ్యమే అయింది.

నా దైనందిన కార్యక్రమం మామూలుగా జరిగి పోతూంది.

నాలుగు రోజులు గడిచాయి.

పంకజం యథాప్రకారం నీళ్ళు పోసి, ఇల్లు వూడ్చి అంట్లు తోమి వెళ్ళిపోయేది. ఎంత వేగంగా పనిలోకి వచ్చేదో, అంత వేగంగా పనులు ముగించుకుని వెళి పోయేది.




ఒకసారి పంకజం "బాబూ! అమ్మగారు, పిల్లలు ఎప్పుడు వస్తారండి? మీ రెళ్ళి అర్ని తెచ్చేయండి" అంది.

"దసరా సెలవుల్లో వెళ్ళి అమ్మగార్ని, పిల్లల్ని తెచ్చేస్తాను. నాకు ఏం తోచటం లేదు" అన్నాను.

మరోసారి "బాబూ! మీరు చెయ్యి కాల్చుకుంటున్నారు. పోనీ, ఈ నాల్రోజులు హోటల్లో భోంచేసేస్తుండండి" అంది నేను వంటతో ఏం అవస్థ పడుతున్నానో అనే భావంతో.

'నే నెలా పోతే దీనికెందుకు?' అని మనసులో అనుకుంటూ "వంట చేసుకోవటానికి కావలసినంత టైముంది. ఆ హోటలు గడ్డి తినలేను, ఇంకెన్నాళ్ళు! మరో రెండురోజుల్లో సెలవు లిచ్చేస్తారు. వూరికెళ్ళి అమ్మగార్ని తెచ్చేస్తాను" అన్నాను. అంతతో తృప్తి పడి వెళిపోయింది పంకజం.

"ఇంత శ్రద్ధగా అంతా అడుగుతున్నది. ఇదేమి నన్నుగాని ట్రాప్ చేయడం లేదు కదా! నేనూ ఒంటరిగా ఉన్నాను. పంకజం తల్లి కూడ ఏదో పని మీద ప్రక్క వూరు వెళ్ళింది రెండ్రోజుల నుండి. మనుషులు కూడా రెండ్రోజుల బట్టి పట్టి వదల లేదు. పంకజం ఇంటికి ఎవరూ వస్తున్నట్టు కూడా కన్పించటం లేదు. మాణిక్యం ఉంటేనే పంకజం ఇంటికి ఎప్పుడూ ఎవరో ఒకరు వచ్చి పోతుంటారు. పంకజం అది తప్పించుకోడానికే తన ఇల్లు ఎప్పుడూ తలుపేసి వీధిలోనే ఉంటుంది ఈ రెండ్రోజులు బట్టి. పంకజం తన ఇంట్లో తనూ ఒంటరిదే. కనుక నన్ను గాని ట్రాప్ చేయదు కదా! అని మనసు పరిపరి విధాల ఆలోచిస్తున్నది.

'ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం—తుఫాను హెచ్చరిక. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కళింగపట్నానికి 360 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. అది మరింత ఉధృతమై వాయువ్య దిశగా పయనించవచ్చు. దీని ప్రభావం వలన రాగల ఇరవై నాలుగు గంటలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో ఒక మాదిరి నుండి భారీ వర్షాలు పడవచ్చు. గంటకు డెబ్బై నుండి ఎనభై కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచవచ్చు..." రెండు రోజులబట్టి ఇదే హెచ్చరికలు.

మా స్కూలుకు దసరా సెలవులు ఇచ్చేశారు. కాని, నాలుగు రోజుల నుండి కుంభవృష్టి. ఒకటే వర్షం పడుతూంది. వర్షం ఏ కొంచెం తగ్గినా వూరికి బయలుదేరా లనుకుంటున్నాను. వాతావరణం కూడా తుఫాన్ వాతావరణమే. అందుకే వర్షం, తుఫాను జోరు తగ్గేదాక ఆగవలసొచ్చింది.

ఇటువంటి చల్లని వాతావరణంలో సుశీల మంచి నిడుపాయం చేసేది. పిల్లలను తొందరగా పడుకో బెట్టి తను నా దగ్గర చేరేది. ఇప్పుడా వెలితి కొట్టవచ్చేటట్టు కన్పిస్తూంది. ఇంట్లో ఒంటరితనం— బయట తుఫాను బీభత్సం.

భోజనం అయిందనిపించి ఏదో రాసుకోవడం మొదలు పెట్టాను. రాత్రి పదీ ముప్పై గంట లైంది. వీధి అంతా నిర్మానుష్యంగా ఉంది. జిడి, జిడి వాన జల్లులు పడుతోంది. ఆగుతోంది. జీ... మని ఈదురుగాలి కొడుతోంది. రాసినదాన్ని ఒకసారి చదువుకొని, తృప్తి పడి ఉంచేశాను.

ఒకసారి లేచి వరండా పైకి వెళ్ళి వీధిలోకి చూడాలనిపించి వరండా నుండి వీధిలోకి చూశాను. వీథంతా నిద్రతో జోగుతోంది. చలిగాలికి దూరంగా ఎక్కడో కుక్కలు మొరుగుతున్నాయి. వీధిలోని పంచాయతీ దీపం గాలికి వూగులాడుతోంది.

'వీథంతటికి, నే నొక్కడినేనా మెలకువై ఉన్నా' నని అనుకొంటూ యాథాలాపంగా పంకజం ఇంటి వైపు చూశాను. మా ఇంటి నుండి చూస్తే పంకజం ఇంటి వరండా కన్పిస్తుంది. పంకజం అరుగుమీద కూర్చొని మా ఇంటివైపే చూస్తున్నది.

గతుక్కుమన్నాను. ఇంకా ఇది పడుకోలేదు. దూరంగా గడియారం పన్నెండు కొట్టింది. ఈ పిల్ల ఇంత రాత్రి వరకు పడుకోకుండా వరండా మీదే కూర్చుందేమిటి? లోనికి పోయి గడియవేసి పడుకో వచ్చు కదా? దీని కసలు నావైపే దృష్టి ఉంది కాబోలు. లేకపోతే ఇటే చూస్తూ కూర్చుంటుందా?

నాలో తటుక్కున దుర్బుద్ధి పుట్టింది. ఆ పరిస్థితు లలా చేస్తా యనుకుంటాను. యాంత్రికంగా పంకజానికి రమ్మన్నట్టు చెయ్యి వూపాను. పంకజం పరుగు వంటి నడకతో వచ్చింది.

ఎవరైనా చూస్తారేమోనని గబగబ ఇంట్లో కొచ్చేశాను. పంకజం కూడా నా వెంటే ఇంట్లోకి వచ్చింది. తలుపు వారగా నిలబడి "ఏం, బాబూ! పిల్చారు" అంది.

ఇలాంటి దెప్పుడూ అనుభవం లేని నాకు ఏం మాట్లాడాలో తెలీలేదు. శరీరమంతా చెమటతో తడిసిపోయింది.

నోట మాటరాక తడబడుతూ—"రా! పంకజం. కూర్చో" అంటూ మంచంపై నా పక్క చూపాను.

పతనానికి దారి తీస్తున్న నా సంస్కారం చూసి కాబోలు చిన్నగా నవ్వింది పంకజం.

"నా మనసు నా కర్మమయింది, బాబూ!"

బయట ఎక్కడో పిడుగు పడిన శబ్దం.

కరెంటు పోయింది.

అంతా చిమ్మ చీకటి నా మనసులా.

"వాడి బురదలో కూరుకుపోయిన బ్రతుకు, బాబూ. నన్ను ముట్టుకుంటే నా బురద అంటుతుంది. మీ కా బురద అంటకూడదు, బాబూ."

పిలవగానే వచ్చి నా కోరిక తీరుస్తుంది అనుకున్న పంకజమేనా ఇలా మాట్లాడుతోంది!

నా మెదడు మొద్దుబారిపోయింది. బయట గాలి హోరు ఎక్కువైంది.

పంకజం సన్నగా రోదిస్తోంది—ఆ దుఃఖంలోనే గొంతుక పెకల్చుకుని అంది:

"సంఘంలో గొప్పగా బతుకుతున్న మీకు నా వల్ల అగౌరవం రాకూడదు బాబూ. ఒద్దు బాబూ! ఈ పాపిష్టిదాని పొందొద్దు! బయట హోరుగాలి తప్పించి, పంకజం ఏమి చెప్తున్నదో తెలీలేదు.

"పదేళ్ళబట్టి చూస్తున్నాను. ఎన్నోసార్లు ఒంటరిగా మీ ఎదర నిలబడ్డాను. అప్పుడు లేని మనసు ఇప్పుడు మనసు అయిందా, బాబూ! అప్పటికింకా నే నీ వూబిలోకి దిగలేదు. ఎన్నో ఏడవలు ఒళ్ళంతా చెవులు పెట్టుకుని చూశాను, బాబూ మీ నుండి ఇలాటి పిలుపు వస్తాదని. కాని, నాకు నిరాశే అయింది.

ఇపుడు నాపై మనసైనప్పటికి సమయం మించిపోయింది, బాబూ. వాడి కుక్కలు చింపిన విస్తరిలా పాడైపోయింది, బాబూ" అంది పంకజం.

నా మనసులో హోరు, బయట వర్షం జోరు హెచ్చింది.

"మీ బుద్ధి సన్నాకట్టు కుంది బాబూ! అందుకే చేతులెత్తి దణ్ణం పెడుతున్నాను. నన్ను ముట్టుకోకండి."

ఆ చీకటిలో పంకజం మాటలు తప్పించి మరేదీ కనిపించదు, వినిపించదు నాకు. ఉండి, ఉండి ఒక్కొక్క మెరుపు మెరుస్తోంది ఆకాశంలో.

"ఏడవకు, పంకజం. సంస్కార హీనుడనైన నాకు అందరి లాంటి పంకజంలానే కన్పించావు. నీలో ఇంత సంస్కార ముందని తెలుసుకోలేక పోయాను. నీమనసుకోనాకు. క్షమించు" అన్నాను.

"అంతమాట అనకండి, బాబూ! మీరు పెద వారు. మీ నుండి ఇలాంటి మాటలు వినలేను."

"లేదు, పంకజం. పైకి ఉన్నతంగా కన్పించే నేను మేకవన్నె పులిలా, నా సంకుచితత్వంతో నీ పొందు కోరేను. ఉన్నతమైన నీ గుణ సంపత్తితో నా కళ్ళు తెరిపించావు, పంకజం. నీ పేరులోనే ఉంది పంకజం. బురదలో పుట్టిన పువ్వు, బురద పూవులా కాక దేవుని పూజకై నోచుకునే పుష్పానివి. విమర్శం చేసుకోలేని హీనుణ్ణి. అర్థంకాని వాళ్ళకు బురద పూవువే. అర్థం చేసుకునే వాళ్ళకు ఆ దేవుని కంఠాన్ని చేరే పుష్పానివి."

"బాబూ, ఇక అంతంత మాటలు చెప్పకండి. వాడి నికృష్టపు బ్రతుకు. సంఘంలో ఇంతకన్నా హీనమైన బతుకు ఉంటుందా? అయినా బతుకు తున్నానంటే, అది మీలాంటి వారి ఆసరాతో బతుకుతున్నాను."

ఇంతలో కరెంటు వచ్చింది. దీపాలు వెలిగాయి.

పంకజం మాటలతో నా మనసులోని చీకటి కూడా పోయి వెలుగొచ్చింది. నా హృదయం తేలిక పడింది.

"బాబూ, ఇదంతా ఒక పీడకలలా మరిచిపోండి. అమ్మగారిని వేగిరం తెచ్చేయండి, బాబూ. ఆమె దగ్గర లేకపోవటంవల్ల మీకు చాలా ఇబ్బంది బాబూ. ఈ రాత్రికి బాగా నిద్రపోయి, రేపు వర్షం జోరు తగ్గిపోతే, రేపే అమ్మగార్ని తేటానికి ఎళ్ళండి బాబూ. మరి నేను వస్తాను బాబూ" అంటూ పంకజం వెళ్ళిపోయింది. అలా వెళ్ళిపోతున్న పంకజాన్ని చూస్తూ ఉన్న నాకు గడియారం ఒంటి గంట కొట్టి ఈ లోకంలోకి తెచ్చింది.

తుఫాను స్పెషల్ బులిటెన్ రేడియోలో వచ్చింది. తుఫాను గండం తప్పింది. కళింగపట్నం వద్ద కేంద్రీకృతమైన వాయుగుండం గత రాత్రి పదీ ముప్పయిప్పుడే గంటలకు మద్రాసు తీరాన్ని తాకింది అది మరింత బలహీన పడుతుంది.

నా మనసు తేలికైంది. తుఫాను గండం గడిచింది.

పంకజం ఇప్పటికీ మా ఇంట్లోనే పనిచేస్తూనే ఉంది. ★

**లిటిల్స్ పోలీకార్బ్ ఫీడింగ్ బాటిల్‌తో మీపాప జీవితానికి ఆరోగ్యవంతమైన ఆరంభం చెయ్యండి**

- లిటిల్స్ మరింతగా శుభ్రత గలది, ఎందుకంటే దీన్ని, మరిగే నీటిలో స్టెరిలైజ్ చెయ్యవచ్చు గనక.
- దిగుమతి చేయబడిన, విరగని, కారని పోలికార్బనేట్‌తో చేయబడినది.
- రెండు సైజుల్లో దొరుకుతుంది—స్పెషల్-వాల్వ్-ఏక్షన్ నిపల్స్ గల మినీ పోలీ మరియు రెగ్యులర్.
- ఉచితంగా లభించే టంబ్లర్ మరియు సిప్పర్‌తో బాటు మీరు ఒకే దాన్లో మూడు కొనుక్కోండిక.




Babycare that mothers trust

**లిటిల్స్ పోలీకార్బ్** ప్రపంచంలోకల్లా సర్వోత్తమమైన వాటిలాగ ఉత్తమమైనది.

ULKA-L-1-83 TEL